ప్రకాశం జిల్లా తేది: 20.02.2024

**పెళ్లి పేరుతో యువతిని నమ్మించి మోసం చేసిన కేసులో నిందితుడికి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.4000 జరిమానా విధించిన గౌరవ ఒంగోలు రెండవ ADJ కోర్ట్ వారు**

**నిందితుడు శిక్షింపబడుటంలో క్రియాశీలక విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని అభినందించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు.**

**గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేసి ముద్దాయిలకి కఠిన శిక్షలు పడేలా కృషి చేస్తాం: జిల్లా ఎస్పీ గారు.**

మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో పోకూరి మహేష్ (24 సం') అనే వ్యక్తి అదే మండలానికి చెందిన యువతిని (21 సం') పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి నమ్మించి గర్భవతిని చేసి, అబార్షన్ చేయించి మోసం చేసిన ఘటనలో తేదీ:16.07.2018న మద్దిపాడు పోలీస్ స్టేషన్ నందు Cr.No.113/2018 u/s 417,376, 312 ఐపీసీ క్రింద అప్పటి ఎస్సై పి.సురేష్ కేసు నమోదు చేయగా అప్పటి ఒంగోలు రూరల్ సీఐ యం.మురళి కృష్ణ సమగ్ర దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు పంపించి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసారు.

అనంతరం సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరుపరుచగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యత్తపు కొండారెడ్డి గారు ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. ఈ కేసులో ఎస్పీ గారి మార్గదర్శకత్వంలో గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా సమర్థవంతంగా విచారణ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందుతుడుపై నేరనిరూపణ చేసినందున తేది:20.02.2024 న గౌరవ జిల్లా రెండవ అదనపు కోర్ట్ జడ్జి శ్రీ యం.ఎ.సోమశేఖర్ గారు నిందితుడుకి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.4000 జరిమానా విధించారు.

సదరు కేసులో కోర్ట్ లో సరైన సాక్ష్యాధారాలతో గుడ్ ట్రయిల్ మానిటరింగ్ చేసి నిందితుడుకి శిక్షిపడటంలో విధులు నిర్వహించిన ఎస్సై పి.సురేష్, సీఐ యం.మురళి కృష్ణ, అడిషనల్ పిపి యత్తపు కొండారెడ్డి, కోర్ట్ లైజన్ ఏఎస్సై లక్ష్మీనారాయణ, సమన్స్ అమలు పరిచిన మద్దిపాడు హెడ్ కానిస్టేబుల్ టి.వెంకటేశ్వర్లు లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ మహిళాలపై నేరాలకు పాల్పడిన వారికి కఠినమైన శిక్షలు పడేలా పోలీసుశాఖ కృషి చేస్తుందని, యువతులను పెళ్లి చేసుకుంటామని మోసం చేసేవారికి ఈ తీర్పు గుణపాఠమని, మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో చట్టం నుండి తప్పించుకునే వీలులేకుండా గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేసి కోర్ట్ లో సమర్థవంతమైన ట్రయిల్  ద్వారా నిందితులకు శిక్షలు పడే విధంగా కృషి చేస్తున్నామన్నారు.

